ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్!

21శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని నిర్ణయం..

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దాదాపు ఆరేళ్లుగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల పీఆర్సీ కలను ప్రభుత్వం సాకారం చేసింది. 21 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సర్కారు నిర్ణయంతో దాదాపు 53 వేల ఉద్యోగులకు మేలు జరగనున్నది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగులకు అండగా ఉంటామన్నారు. బస్సులు తగ్గిస్తున్నారంటూ కొందరు చేస్తున్న విమర్శలను పొన్నం ఖండించారు. — అక్షర దర్బార్, హైదరాబాద్

www.aksharadarbar.com
శనివారం 09, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :36 | సంపుటి :02 | పేజీలు : 06 | వెల : 05

రాజకీయ దిగ్గజం..
ఆర్ఎస్!

వ్యూహకర్త.. సలహాదారుడు.. కాంగ్రెస్ విధేయుడు..

- నెహ్రూ, పీవీ, సోనియా గాంధీతో సత్సంబంధాలు
- 27 ఏళ్ల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మళ్లీ ఫామ్‌లోకి...
- ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో చక్రం తిప్పిన పెద్దాయన
- పొంగులేటిని ఒప్పించి కాంగ్రెస్‌లోకి తీసుకురావడంలో సక్సెస్



..రాజకీయ యవనికపై ఆయనో కీర్తి కిరీటం.. ఆరు దశాబ్దాలపైగా రాజకీయాలపై చెరుగని సంతకం.. ఆయన జీవితం తెరిచిన పుస్తకం.. ఏ పేజీ చదివినా ఆయన అభ్యుదయం.. ఆలోచన విధానం ప్రస్ఫుటం.. వ్యూహమే ఆయన ఆయుధం.. ప్రత్యర్థి ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. విజయ దరహాసం.. రాజకీయ కురువృద్ధుడైన చురుకుదనం.. ఆయన సొంతం.. జీవిత గమనంలో ఎన్నో ఆటుపోట్లు అధిగమించి ప్రజా క్షేత్రంలో ప్రగతి తిలకం దిద్దిన డైనమిక్ లీడర్..

మచ్చలేని మంచి మనిషి.. రాజకీయ వేత్తగా.. కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడిగా.. రాజకీయ దురంధరుడిగా.. సలహాదారుడిగా.. అసలుసిసలైన తెలంగాణవాదిగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. మూడు సార్లు ఎంపీగా గెలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత.. రాజకీయ దిగ్గజం.. ప్రజల మదిలో విరబూసిన సింధూరం రామసహాయం సురేందర్ రెడ్డి.. ఆయనను అందరూ ముద్దుగా ఆర్ఎస్ అని పిలుచుకుంటారు. అనుచరగణం, పాలోవర్స్ ఆయన అంటే ప్రాణమిస్తారు. వారు ఏ పార్టీలో ఉన్నా.. విధేయుత కనబరుస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలను శాసించిన ఆర్ఎస్ యువకుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టి.. ప్రస్తుతం తొమ్మిది పదుల వయస్సులోనూ రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న కురువృద్ధడు సురేందర్రెడ్డి.. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు యంగ్ పార్లమెంటేరియన్ పార్లమెంట్లో అడుగుపెట్టారు. ఆయన కుటుంబ నేపథ్యం, రాజకీయ అరగేట్రం.. ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన తీరు తెన్నులు.. జీవితంలో విజయతీరాలు.. రాజకీయాల్లో ఆయన చరిష్మాపై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం మీ కోసం..

–అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి :

- రాజకీయాల్లో రిటైర్మెంట్ లేదని విశ్వసించే నేత
- ఆరు దశాబ్దాలుపైగా రాజకీయాల్లో రామసహాయం
- ఏకగ్రీవ ఎమ్మెల్యేగా ఎన్నికైన నేతగా గుర్తింపు..
- ఎమ్మెల్యే నాలుగు సార్లు, ఎంపీగా మూడుసార్లు విజేత
- ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర
- శిష్యులెందరినో కీలక పదవుల్లో కూర్చోబెట్టిన లీడర్
- విక్టరీ వెంకటేశ్, మంత్రి పొంగులేటితో బంధుత్వం..

- మధ్యపేజీలో..

మానుకోటలో ఆ ముగ్గురు..!

- ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఖరారు
- గిరిజనుల ఇలాఖలో పాగా ఎవరిదో..
- బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ కవిత
- భీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్
- కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాంనాయక్
- త్రిముఖ పోరులో విజేతలెవరో..

2

పార్లమెంట్ ఎన్నికలకు త్వరలో ప్రకటన వెలువడనుండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపికపై తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తున్నాయి. అభ్యర్థుల బలాబలాలు సైతం బేరీజు వేస్తున్నాయి. అయితే, ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించగా.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. వరంగల్ లోక్ సభ స్థానం ఎస్సీ రిజర్వ్ కాగా.. మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్టీ రిజర్వ్ అయ్యింది. ఈ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ తరపున మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపీ బలరాంనాయక్, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ మాలోతు కవిత, బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్ బరిలో దిగనున్నారు. మానుకోట పార్లమెంట్ పరిధిలో గిరిజనులు ఓట్లు అధికంగా ఉండనుండటంతో త్రిముఖ పోరు నెలకొంది. మూడు పార్టీల మధ్య పోటీ నువ్వా.. నేనా అన్నట్లుగా సాగనున్నది.

— అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

కాంగ్రెస్ కండువా కప్పుకున్న మార్నేని

కారు దిగిన రవీందర్ రావు దంపతులు

5

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

మానుకోట పార్లమెంట్ బరిలో..

ఆ ముగ్గురు..!

- ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల ఖరారు
- గిరిజనుల ఇలాఖలో పాగా ఎవరిదో..
- బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎంపీ కవిత
- బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్
- కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాంనాయక్
- త్రిముఖ పోరులో విజేతలెవరో..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికలకు త్వరలో ప్రకటన వెలువడనుండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపికపై తీవ్ర స్థాయిలో కసరత్తు చేస్తున్నాయి. గెలుపు గుర్రాలకు టిక్కెట్ కేటాయించేందుకు సర్వేలు కూడా నిర్వహించాయి. అభ్యర్థుల బలాబలాలు సైతం బేరీజు వేస్తున్నాయి. అయితే, ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించగా.. మరికొన్ని చోట్ల అభ్యర్థుల ఎంపికలో తలమునకల య్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. వరంగల్ లోక్ సభ స్థానం ఎస్సీ రిజర్వ్ కాగా.. మహబూబాబాద్ పార్లమెంట్ ఎస్టీ రిజర్వ్ అయ్యింది. ఈ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ తరఫున మాజీ కేంద్ర మంత్రి, మాజీ ఎంపీ బలరాంనాయక్, బీఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ మాలోతు కవిత, బీజేపీ నుంచి మాజీ ఎంపీ సీతారాం నాయక్ బరిలో దిగనున్నారు. మానుకోట పార్లమెంట్ పరిధిలో గిరిజనులు ఓట్లు అధికంగా ఉండనుండటంతో త్రిముఖ పోరు నెలకొంది. మూడు పార్టీల మధ్య పోటీ నువ్వా.. నేనా అన్నట్లుగా సాగనున్నది.



కాంగ్రెస్ లో తీవ్ర పోటీ..

మానుకోట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు దాదాపు 47 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, తమ కంటే తమకేనని అనుచరుల వద్ద చెప్పుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బెల్లయ్యనాయక్, పొంగులేటి అనుచరురాలు బానోత్ విజయా బాయ్, భట్టు రమేష్, మరికొంత మంది ప్రయత్నించారు. కానీ, చివరకు కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయకను ప్రకటించడంతో కాంగ్రెస్లో ఉత్కంఠకు తెరపడింది.

బీఆర్ఎస్ సిట్టింగుకే ఛాన్స్

ప్రస్తుత ఎంపీ మాలోతు కవిత గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి విజయం సాధించింది. అయితే, బీఆర్ఎస్ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఆమె బీజేపీలో చేరేందుకు సిద్ధపడింది. ఆ పార్టీ నుంచి పోటీ చేస్తే ప్రధాని మోదీ చరిష్మాతో సునాయాసంగా గెలువచ్చని ఆమె అనుచరులు భావించారు. వెంటనే అప్రమత్తమైన గులాబీ బాస్ కేసీఆర్ ముందుగానే ఆమె పేరు ప్రకటించి ఆమె పార్టీ మారకుండా బ్రేక్ వేశారు. దీంతో ఆమె బీఆర్ఎస్ నుంచి పోటీ చేయడం అనివార్యమైందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కమల దళపతిగా సీతారాం నాయక్..

మాజీ ఎంపీ సీతారాం నాయక్ గతం పార్లమెంట్ ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో టిక్కెట్ చేజారిపోయింది. ఆయన స్థానంలో మాలోతు కవితకు బీఆర్ఎస్ అధిష్ఠానం టిక్కెట్ కేటాయించింది. బీఆర్ఎస్ తనను చిన్నచూపు చూస్తుందని అప్పటి నుంచి తీవ్ర సంతృప్తిలో ఉన్న సీతా రాంనాయక్ సమయం కోసం ఎదురుచూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ గట్టి షాక్ ఇచ్చారు. ఇటీవల సీతారాంనాయక్ ఇంటికి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి వెళ్లారు. సీతారాం నాయక్ కు మానుకోట నుంచి అవకాశం కల్పిస్తామని బీజేపీలో రావాలని కోరారు. దీనికి మాజీ ఎంపీ సానుకూలంగా స్పందించారు. బీఆర్ఎస్ తనను గుర్తించలేదని, బీజేపీ గుర్తించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా సీతారాం నాయక్ పేర్కొన్నారు. విలువ ఇచ్చిన పార్టీలోకి వెళ్తానని ప్రకటించారు.

త్రిముఖ పోరు..

గిరిజనుల గడ్డ మానుకోటపై ఈ సారి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొనున్నది. ముగ్గురు సినీయర్లే.. వీరు లంబాడ తెగచెందిన వారు కావడంతో త్రిముఖ పోరు నెలకొనున్నది. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుండటంతో ఈజీ గెలుస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ విశ్వసిస్తున్నారు. దేశంలో మళ్లీ ప్రధాన మోదీ అధికారంలోకి వస్తారని, ఆయన చరిష్మాతో గెలుపు సులువు అవుతుందని మాజీ సీతారాంనాయక్ భావిస్తున్నారు. అందుకే ఆయన బీజేపీ లోకి వెళ్లేందుకు సిద్ధపడ్డారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగనున్న సిట్టింగ్ ఎంపీ కవిత సైతం తన గెలుపు నల్లేరు మీద నడకేనని భావిస్తున్నారు. తాను ఎంపీగా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని ప్రజలు ఆశీస్సులు తనకే ఉంటాయని బలంగా నమ్ముతున్నారు. త్రిముఖ పోరు ఎవరు విజేతలవుతారో.. ఎవరు పరాజితులవుతారో తెలియాలంటే మరికొంత కాలం వేచిచూడాల్సిందే..


ఉత్తమ మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

మహిళలు అన్ని రంగాల్లో

రాణించాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి కలెక్టరేటులో జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలల్లో రాణించాలని అన్నారు. అనంతరం పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులను ఎమ్మెల్యే సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి నాగేశ్వరరా వు, జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, సీపీవో సామ్యూల్, సీడీపీవో అవంతిక ఉన్నారు.

రాజకీయ దిగ్గజం..

ఆర్.ఎస్!

వ్యూహకర్త.. సలహాదారుడు.. కాంగ్రెస్ విధేయుడు..

- నెహ్రూ, పీవీ, సోనియా గాంధీతో సత్సంబంధాలు
- 27 ఏళ్ల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మళ్లీ ఫామ్‌లోకి...
- ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో చక్రం తిప్పిన పెద్దాయన
- పొంగులేటిని ఒప్పించి కాంగ్రెస్ లోకి తీసుకురావడంలో సక్సెస్
- రాజకీయాల్లో రిటైర్మెంట్ లేదని విశ్వసించే నేత
- ఆరు దశాబ్దాలుపైగా రాజకీయాల్లో రామసహాయం
- ఏకగ్రీవ ఎమ్మెల్యేగా ఎన్నికైన నేతగా గుర్తింపు..
- ఎమ్మెల్యే నాలుగు సార్లు, ఎంపీగా మూడుసార్లు విజేత
- ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో కీలక పాత్ర
- శిష్యులెందరినో కీలక పదవుల్లో కూర్చోబెట్టిన లీడర్
- విక్టరీ వెంకటేశ్, మంత్రి పొంగులేటితో బంధుత్వం..

..రాజకీయ యవనికపై ఆయనో కీర్తి కిరీటం.. ఆరు దశాబ్దాలపైగా రాజకీయాలపై చెరుగని సంతకం.. ఆయన జీవితం తెరిచిన పుస్తకం.. ఏ పేజీ చదివినా ఆయన అభ్యుదయం.. ఆలోచన విధానం ప్రస్ఫుటం.. వ్యూహమే ఆయన ఆయుధం.. ప్రత్యర్థి ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. విజయ దరహాసం.. రాజకీయ కురువృద్ధుడైన చురుకుదనం.. ఆయన సొంతం.. జీవిత గమనంలో ఎన్నో ఆటుపోట్లు అధిగమించి ప్రజా క్షేత్రంలో ప్రగతి తిలకం దిద్దిన డైనమిక్ లీడర్..

మచ్చలేని మంచి మనిషి.. రాజకీయ వేత్తగా.. కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడిగా.. రాజకీయ దురంధరుడిగా.. సలహాదారుడిగా.. అసలుసిసలైన తెలంగాణవాదిగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. మూడు సార్లు ఎంపీగా గెలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నేత.. రాజకీయ దిగ్గజం.. ప్రజల మదిలో విరబూసిన సింధూరం రామసహాయం సురేందర్ రెడ్డి.. ఆయనను అందరూ ముద్దుగా ఆర్ఎస్ అని పిలుచుకుంటారు. అనుచరగణం, పాలోవర్స్ ఆయన అంటే ప్రాణమిస్తారు. వారు ఏ పార్టీలో ఉన్నా.. విధేయుత కనబరుస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలను శాసించిన ఆర్ఎస్ యువకుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టి.. ప్రస్తుతం తొమ్మిది పదుల వయస్సులోనూ రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న కురువృద్ధుడు సురేందర్రెడ్డి.. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు యంగ్ పార్లమెంటేరియన్ పార్లమెంట్లో అడుగుపెట్టారు. ఆయన కుటుంబ నేపథ్యం, రాజకీయ అరగేట్రం.. ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన తీరు తెన్నులు.. జీవితంలో విజయతీరాలు.. రాజకీయాల్లో ఆయన చరిష్మాపై 'అక్షర దర్బార్' ప్రత్యేక కథనం మీ కోసం..

– అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

కుటుంబ నేపథ్యం..

ఉమ్మడి వరంగల్ జిల్లా మరిపెడకు చెందిన రామసహాయం రాఘవరెడ్డి కుమారుడు సురేందర్ రెడ్డి. ఈయన 1931 అక్టోబర్ 10 జన్మించారు. ఉన్నత విద్యనభ్యసించిన ఆయన ప్రజాసేవ కోసం రాజకీయాల్లో అడుగు పెట్టారు. సురేందర్రెడ్డి జీవిత భాగస్వామి జయమాలరెడ్డి.. ఆయనకు కుమారుడు రఘురామిరెడ్డి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సురేందర్రెడ్డి తనయుడైన రఘురామిరెడ్డికి ఇద్దరు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి సినీ హీరో, విక్టరీ వెంకటేశ్ కూతురు ఆశ్రితతో వివాహమైంది. చిన్న కుమారుడు అర్జున్రెడ్డికి రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె స్వప్నిరెడ్డితో వివాహం జరిగింది. వీరిద్దరు ఆర్ఎస్ మనువలు.. ప్రస్తుతం ఆర్ఎస్ కుటుంబం హైదరాబాద్లో ఉంటుంది.

రాజకీయాలు.. విజయతీరాలు..

స్నేహశీలి.. పేదలకు పెద్ద దిక్కు.. ఆప్తులకు ఆత్మబంధువు.. ఆయన పేరులోనే ఉంది సహాయం.. ఆయనే రామసహాయం సురేందర్ రెడ్డి. ఆయనకు రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉంది. ఆరు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఎన్నో పదవులు అనుభవించారు. తెలంగాణ ఉద్యమం లోనూ తనదైన ముద్ర వేశారు. రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించారు. ఆయన 1962లో రాజకీయ రంగప్రవేశం చేశారు. మహబూబాబాద్ ఎంపీగా బరిలో నిలిచి ప్రత్యర్థి ఇటికాల మధుసూదనరావు (సీపీఐ)పై విజయ దరహాసం ఎగరవేశారు. అనంతరం 1974లో డోర్నకల్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఆయనను ప్రజలు ఏకగ్రీవంగా ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం విశేషం.. 1978 సంవత్సరంలో అదే నియోజకవర్గంలో ప్రత్యర్థి నర్సింహారెడ్డిపై (కాంగ్రెస్ ఐ) విజయం సాధించారు. 1983లో మళ్లీ అదే నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. జానారెడ్డి జితేందర్ రెడ్డి(టీడీపీ)కి చెందిన నేతపై రామసహాయం గెలుపొందారు. 1985లో జరిగిన ఎన్నికలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి పోటీచేసిన ఆర్ఎస్ జానారెడ్డి జితేందర్ రెడ్డిపై మళ్లీ విజయం సాధించారు. 1989 వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి కల్పనాదేవి (టీడీపీ)పై పోటీ చేసి విజయకేతనం ఎగురవేశారు. 1991లో వరంగల్ పార్లమెంట్ నుంచి మళ్లీ పోటీ చేసి నెమరుగొమ్ముల యతిరాజారావు(టీడీపీ) పై గెలుపొందారు. అనంతరం 1996 అదే లోక్సభ స్థానం నుంచి పోటీ చేశారు. అప్పుడు ప్రత్యర్థి అజ్మీరా చందులాల్ (టీడీపీ)పై ఓటమి పాలయ్యారు. ఇక అప్పటి నుంచి క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

రాజకీయ దురంధరుడు..

27 ఏళ్ల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయాలు రామసహాయం సురేందర్ రెడ్డి చుట్టే తిరిగేవి. ఆయన ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలతోపాటు రాష్ట్ర రాజకీయాల్లో కీలకభూమిక పోషించారు. పార్టీ గెలుపులోనూ భాగస్వామి. అంతేకాదు, కాంగ్రెస్ గెలిచినా.. ఓడినా ఆయన పార్టీ వీడలేదు. అదే పార్టీలో కొనసాగారు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. పార్టీ బలోపేతానికి ఎన్నో వ్యూహాలు రచించారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేసేవారు. వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, నర్సంపేట, ములుగు, పరకాల, డోర్నకల్ మహబూబాబాద్, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఇప్పటికి ఆయన అనుచరులు ఉన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, పొదెం వీరయ్య, పోరిక జగన్ నాయక్, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో టీ రమేశ్బాబు, ఎంబాడి రవీందర్, జీవీఎస్ శ్రీనివాస చారి ఈయన శిష్యులు. వీరితోపాటు మరెంతో మంది ఆర్ఎస్ శిష్యులు రాజకీయాల్లో ఉన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన రామచంద్రునాయక్ కూడా ఆయన అనుచరుడే.. ప్రస్తుతం ప్రభుత్వ విప్ కొనసాగుతున్నారు. సురేందర్రెడ్డి ఎప్పుడు హన్మకొండకు వచ్చినా అశోక్ హోటల్ దిగుతారు. ఇదే అందరికీ తెలిసిన ఆర్ఎస్ అడ్డా. మరోవిషయం ఏంటంటే ఆయన మరిపెడలో ఉన్న తమ గడిని కళాశాల నిర్వహణ కోసం ఇచ్చారు. కొన్ని భూములను ప్రభుత్వ కార్యాలయాల కోసం కేటాయించారు.

నో రిటైర్మెంట్..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎదురులేని నేత ఆర్ఎస్. వరంగల్ మాజీ ఎంపీ అయిన సురేందర్ రెడ్డి గురించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని రాజకీయ నేతలకు పరిచయం అక్కర్లేదు. సుదీర్ఘకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన తిరిగి లైమ్ లైట్ లోకి రావడంతో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి.. 1996 సంవత్సరంలో రామసహాయం సురేందర్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. తన అనుచరులు రాజకీయాలకు దూరమైతారా..? సర్.. అని అడిగిన ప్రశ్నకు ఆయన సున్నితంగా రాజకీయాలకు రిటైర్మెంట్ ఉండదని చెప్పారు. ప్రజాక్షేత్రంలోనే శాంతి, విశ్రాంతి అంటారాయన. 27 ఏళ్ల కిత్రం ఆయన చెప్పిన మాటలు.. నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి. 1996 నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్న ఆర్ఎస్ మళ్లీ ఫామ్‌లోకి రావడంతో ఆయన గతంలో చెప్పిన మాటలను తన అనుచరులు గుర్తుచేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆర్ఎస్ రాజకీయాల్లో మళ్లీ చురుకైన పాత్ర పోషిస్తుండటంతో అనుచరులు, కార్యకర్తలు, నాయకులు అందరూ ఆయన సంప్రదిస్తున్నారు. పార్టీలోకానీ, ప్రభుత్వంలో తమకు అవకాశాలు కల్పించాలని కోరుతున్న వారితో తిరిగి బిజీ బిజీగా మారిపోయారు.

తెలంగాణ కోసం వ్యూహరచన..

కాంగ్రెస్ లో ఎదురులేని నేతగా పేరున్న ఆర్ఎస్.. మాజీ ప్రధాని పీవీ నర్సింహరావుకు అత్యంత సన్నిహితుడు. తెలంగాణ సిద్ధాంత కర్త, దివంగత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తో సాన్నిహిత్యంగా ఉండేవారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పత్యక్షంగా పాల్గొనక పోయినా.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే కాంగ్రెస్ తెలంగాణ ఫోరమ్ ఏర్పాటులో సురేందర్ రెడ్డి కీలకంగా ఉన్నారు. 2001లో కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపించారు. అనంతరం తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ రంగంలోకి దిగారు. వ్యూహ రచనలో దిట్ట అయిన ఆర్ఎస్‌తో సంప్రదింపులు జరిపారు. తెలంగాణకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడానికి కేసీఆర్‌తో రాయభారం జరపాలని కాంగ్రెస్ నుంచి ముగ్గురు తెలంగాణ ముఖ్యనాయకులతో ఓ కమిటీ ఏర్పాటు చేశారు. ఆ ముగ్గురిలో ఆర్ సురేందర్ రెడ్డి, వెంకటస్వామి, సింగాపురం రాజేశ్వర్రావు ఉన్నారు. ఈ ముగ్గురు హైదరాబాద్లోని ఆర్ఎస్ ఇంట్లో సమావేశమై తెలంగాణపై చర్చ జరిపారు. ఆ తర్వాతే ప్రణబ్ 10 కమిటీ పురుడుపోసుకున్నది. తెలంగాణ ఏర్పాటకు బాట పడింది. మొత్తంగా ఆయన హస్తం పార్టీలో కొనసాగుతూనే తెలంగాణ కోసం పనిచేశారు.

- పొంగులేటితో వియ్యం..

మాజీ ఎంపీ ఆర్ సురేందర్రెడ్డి మనువడికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూతురుతో కొద్ది నెలల కిత్రం వివాహమైంది. పొంగులేటితో వియ్యం తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో సమీకరణాలు మారిపోయాయి. కాంగ్రెస్ అప్పటికే బీఆర్ఎస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న శ్రీనివాస్ రెడ్డి ఒకానొక దశలో బీజేపీలో చేరుతారని ప్రచారం జరిగింది. పొంగులేటి కూడా బీజేపీ అధిష్ఠానంతో చర్చలు జరిగాయి. ఈ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ఆర్ఎస్ బ్యాక్ గ్రౌండ్ తెలుసుకుని ఇంత సీనియర్ నాయకుడు రాజకీయాలకు దూరంగా ఉండటం ఏంటని ఆయనతో చర్చించారు. అయితే, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆర్ఎస్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించి కాంగ్రెస్లోకి వచ్చేలా వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా ఉన్న ఆర్ఎస్ పొంగులేటితో పాటు జూపల్లి కృష్ణారావును కాంగ్రెస్ పార్టీకి తిరిగి తీసుకురావడంలో ఈ పెద్దాయన కీలకపాత్ర పోషించారు. అయితే, పొంగులేటి కాంగ్రెస్ చేరడం వెనుక పెద్ద కథ నడిచింది. ఈ మొత్తం ఎపిసోడ్లో కర్త, కర్మ, క్రియ అంతా సురేందర్ రెడ్డే..

రేస్ క్లబ్ చైర్మన్..

రామసహాయ సురేందర్రెడ్డి ఎన్నో పదవులు అలంకరించి వాటికి వన్నెతెచ్చారు. హైదరాబాద్ మలక్పేటలో ఉన్న రేస్ చైర్మన్ గా వరుసగా 37 ఏళ్లు చైర్మన్ పనిచేశారు. ఇండియన్ రేసింగ్ చరిత్ర లోనే సుదీర్ఘకాలం పాటు పనిచేసిన వ్యక్తిగా ఆర్ఎస్ చరిత్రలో నిలిచిపోయారు. హైదరాబాద్లో 24వ ఏషియాన్ రేసింగ్ కన్ఫరెన్స్ విజయవంతంగా నిర్వహించారు. అంతేకాకుండా, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్‌గా కూడా పనిచేసి ఎంతో మంది యువ క్రీడాకారులకు బంగారు భవిష్యత్ ఇచ్చారు. గోల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. గతంలో ఆంధ్రా బ్యాంకు డెరెక్టర్గా బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో స్టేట్ ఫైనాన్స్ చైర్మన్ వ్యవహరించారు.

యంగ్ పార్లమెంటేరియన్‌గా..

కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నేతగా రామసహాయం సురేందర్ రెడ్డి తొలి ప్రయత్నంలో లోక్సభ స్థానంలో విజయం సాధించారు. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు యంగ్ పార్లమెంటేరియన్‌గా పార్లమెంట్‌లో అడుగు పెట్టి రాజకీయాలు శాసించేస్థాయికి ఎదిగారు. ప్రస్తుతం ఆయన తొమ్మిది పదుల వయస్సు దాటినా.. ఆయన రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. కురువృద్ధుడైనా.. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో ముఖ్య భూమిక పోషించారు. అయితే, ఆయన నాలుగు సార్లు ఎమ్మెల్యేగా.. మూడుసార్లు ఎంపీగా గెలిచిన సురేందర్ రెడ్డి.. 1996 ఓడిపోయిన తర్వాత రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అప్పటి వరకు అధికారంలో ఎవరున్నా.. తన హవా కొనసాగింది. కాంగ్రెస్‌లో ఆయన ఎదురుండేది కాదు. ఎంతోమంది శిష్యులను రాజకీయాల్లోకి తీసుకొచ్చి కీలక పదవుల్లో కూర్చోబెట్టారు. కానీ, తన ఇంటి నుంచి ఒక్కరూ కూడా రాజకీయ పదవుల్లో లేరు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యసభ, ఎమ్మెల్సీ ప్రతిపాదనలు తెరపైకి వచ్చిన ఆచరణలోకి రాలేదు. అయితే, ఆర్ఎస్ రాజకీయ వారసుడిగా తన మనవుడిని రంగంలోకి దింపే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

- సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- మరికొందరు సర్పంచులు కూడా..
- గులాబీ పార్టీకి గుడ్ బై చెబుతున్న నేతలు
- ఖాళీ అవుతున్న వర్ధన్నపేట బీఆర్ఎస్

హస్తం గూటికి 'మార్నేని'

కారు దిగిన రవీందర్ రావు దంపతులు

అక్షర దర్బార్, వర్ధన్నపేట: బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇతర పార్టీలకు వలసలు కొనసాగుతున్నాయి. ఈ పార్టీ నేతల్లో ఒక్కొక్కరు కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బీఆర్ఎస్ కు చెందిన కీలక నేత, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పార్టీ మార్పుపై కొద్ది రోజుల నుంచి చోటు చేసుకున్న ఊహాగానాలకు తెరపడింది. ఆయన తన సతీమణి, ఐనవోలు ఎంపీపీ మధుమతితో కలిసి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రవీందర్ రావు వెంట ఉన్నారు. అంతకుముందు హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మార్నేని దంపతులు కలిశారు. సీఎంను కలిసిన తర్వాత వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు నాగరాజు, యశస్విని రెడ్డితో కలిసి మార్నేని దంపతులు మీడియాతో మాట్లాడారు. తాము బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఇటీవల సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన రవీందర్ రావు కొద్దిరోజుల నుంచి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం బీఆర్ఎస్ నిర్వహించిన 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి కూడా రవీందర్ రావు హాజరు కాలేదు. తన సతీమణితో కలిసి రవీందర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడంతో ఆయన బీఆర్ఎస్ పార్టీ వీడనున్నారనే ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది.

ఖాళీ అవుతున్న వర్ధన్నపేట

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న వర్ధన్నపేట నియోజకవర్గంలో ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా కారు దిగుతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో పర్వతగిరి జెడ్పీటీసీ సభ్యుడు సింగులాల్ తోపాటు కొందరు సర్పంచులు, పార్టీ నేతలు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. కొద్ది రోజుల క్రితం వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంగోత్ అరుణతో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరారు. గ్రేటర్ పరిధిలో కూడా మూడో డివిజన్ కార్పొరేటర్ జన్ను షిబారాణి ఇటీవలే కారు దిగి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తాజాగా రెండు రోజుల క్రితం ఐనవోలు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డితో పాటు హసన్ పర్తి ఎంపీపీ సునీత గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరారు. ఇప్పుడు నియోజకవర్గంలో ఇన్నాళ్లు కీలక నేతగా ఉన్న రవీందర్ రావు సైతం హస్తం పార్టీలో చేరారు. ఆయనతోపాటు పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, నాయకులు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

బీఆర్ఎస్ పని అయిపోయింది

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల : రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పరకాల, నడికుడ, ఆత్మకూరు మండలాలకు చెందిన బీఆర్ఎస్నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.



పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రేవూరి

చిట్యాల ఎస్సైగా శ్రవణ్ రావు

బాధ్యతల స్వీకరణ..

అక్షర దర్బార, చిట్యాల: చిట్యాల ఎస్సైగా శ్రవణ్ రావు శనివారం బాధ్యతలు తీసుకున్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

హస్తం గూటికి నూకల నరేష్ రెడ్డి వర్గం?

డోర్నకల్ బీఆర్ఎస్ లో పొలిటికల్ ప్రకంపనలు

అక్షర దర్బార్, మహబూబాబాద్ : డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీలో పొలిటికల్ ప్రకంపనలు రేకెత్తుతున్నాయి. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ వస్తున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది లీడర్లు గులాబీకి గుడ్ బై చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవాలని రహస్య భేటీలో నిర్ణయించుకున్నట్లు సమాచారం. మరిపెడ మండలం పురుషోత్తమాయ గూడెం గ్రామానికి సమీపంలోని ఓ మామిడి తోటలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది ప్రజా ప్రతినిధులు, నేతలు సమావేశమైనట్లు సమాచారం.. సమావేశంలో పాల్గొన్న వారిలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్ రావుకు చెందిన నేతలే కావడం విశేషం. నరేష్ రెడ్డికి చెందిన మామిడి తోటలో శనివారం మధ్యాహ్నం సుమారు 150 మంది రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కీలక నేత ఇచ్చిన హామీలను ఈ సమావేశంలో చర్చించుకున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈనెల 15న లేదా ఈ నెలలోపు హస్తం గూటికి చేరుదామని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

టాటా టెక్నాలజీస్ తో ఎంవోయూ చేసుకుంటున్న సీఎం

అధునాతన నైపుణ్య కేంద్రాలుగా

ఐటీఐలు

- కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు
- రూ.2700 కోట్ల ఖర్చుతో వర్క్ షాపుల నిర్మాణం
- టాటా టెక్నాలజీస్ తో ఎంవోయూ చేసుకున్న ప్రభుత్వం
- ఈ అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభానికి సన్నాహాలు
- టాటా ప్రతినిధులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి

అక్షర దర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలోని ఐటీఐ కాలేజీలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్ తో ఎంవోయూ కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో అధికారులు ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సీఎస్ రాణి కుముదిని, టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ బగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు, ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతరముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకు వచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700 కోట్ల ఖర్చుతో ఐటీఐలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. అవసరమైన వర్కషాప్ ల నిర్మాణంతో పాటు యంత్రపరికరాల సామగ్రితో పాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా ఐటీఐలలో కొత్తగా 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెడుతారు. అన్ని రంగాల్లో యువత ఉపాధి అవకాశాలందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను ఎంపిక చేశారు. ప్రతి ఏడాది వీటితో 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం (2024–25) నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ నుంచి మొదలయ్యే అకడమిక్ సెషన్ కు వర్క్షాప్లను అందుబాటులో ఉంచాలని, సరిపడేంత మంది ట్యూటర్లను నియమించాలని ముఖ్యమంత్రి టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్ మెంట్లపై దృష్టి పెట్టాలని, అందుకు సహకరించాలని కోరారు. ప్రత్యేక ప్లేస్ మెంట్ సెల్ ఏర్పాటుకు సహకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్ ను స్కిల్ డెవెలప్‌మెంట్ హబ్ గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించేందుకు త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అన్ని అవకాశాలను వినియోగించుకొని యువత అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

భూ కబ్జాదారులను వదిలేదే లే..

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని కాంగ్రెస్ ప్రభుత్వం వదిలి పెట్టదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి రూరల్ మండలం, మున్సిపాలిటీ పరిధిలోని 75 మంది కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. 1,00, 116 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఎంఎఫ్ టీ, అదేవిధంగా సీఎస్ఆర్ నిధులను సింగరేణి ప్రాంత అభివృద్ధికి విని యోగించాలని సీఎం రేవంత్ రెడ్డికి, సింగరేణి సీఎండీ బలరాంను కోరారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. లక్షా 116తోపాటు తులం బంగారం వచ్చే ఉగాది తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు వెల్లడించారు. వర్షాలకు తెగిన 124 చెరువుల మరమ్మతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, వచ్చే వర్షాకాలం (ఖరీఫ్ సీజన్) నాటికి శాశ్వత మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమాల్లో సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్వీకే శ్రీనివాసరావు, భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ బి.జనక్ ప్రసాద్, ఆస్పత్రి డీవై సీఎంవో డాక్టర్ పద్మజ, తహసీల్దార్ శ్రీనివాస్, గణపురం వైస్ ఎంపీపీ విడిదివేన అశోక్, మున్సిపల్ కౌన్సిలర్లు అనిల్ కుమార్, దాట్ల శ్రీనివాస్, సరళ, రజిత, కో ఆప్షన్ మెంబర్ ఇర్ఫాని, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ దేవన్, పిల్లలమర్రి నారాయణ, బడితెల స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సదస్సుకు పంపేందుకు ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ఈనెల 12న హైదరాబాదులో నిర్వహించనున్న మహిళా సదస్సుకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్ష మంది స్వయం సహాయక మహిళలతో నిర్వహించనున్న సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. జిల్లా నుంచి అధికసంఖ్యలో మహిళలను తరలించేందుకు 11 బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మున్సిపాలిటీతో అన్ని మండలాల్లో ఎంపీడీవోలు ప్రత్యేక చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. మహిళలకు ఐడీ కార్డులు జారీ చేయాల ని చెప్పారు. కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలు డీఆర్డీవో నరేష్ కు అప్పగించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధూ, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు, కమిషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య మహిళా కార్మికులకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మల్హర్ కు మంత్రి రాక..

పలు అభివృద్ధి పనుల ప్రారంభం

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలో ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపనలు చేయనున్నట్లు శనివారం ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు తెలిపారు. మండలంలోని మల్లారం కస్తూర్బా పాఠశాలలో అదనపు గదుల ప్రారంభోత్సవం, ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన, తాడిచెర్లలో నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవం, ఆరోగ్య ఉప కేంద్రం, పీహెచ్సీలో వైద్యాధికారి గది, మోటు ఒర్రె మరమ్మతు పనులు, గ్రంథాలయ భవనం, విద్యుత్ మరమ్మతు పనులకు మంత్రి శంకుస్థాపన చేయనట్లు ఎంపీపీ తెలిపారు.

'డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను పెంచాలి'

శనిగరపు శ్రీనివాస్

అక్షర దర్బార్, పరకాల : రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులను పెంచాలని ప్రజా సంక్షేమ వేదిక రాష్ట్ర నాయకుడు శనిగరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఈడీ, డీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులు లక్షలాది మంది ఉన్నారని, డీఎస్సీ ద్వారా భర్తీ చేసే స్కూల్ అసిస్టెంటు పోస్టుల సంఖ్యను మరిన్ని పెంచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కొత్త ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు.

నేడు నగరానికి మంత్రి పొంగులేటి

పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న మంత్రి

అక్షర దర్బార్, హనుమకొండ: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం వరంగల్ నగరంలో పర్యటించను న్నారు. ఆయన ఉదయం 10 గంటలకు హనుమకొండలోని కాకతీయ యూని వర్సిటీకి చేరుకుంటారు. యూనివర్సిటీలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొంటారు. 11 గంటలకు వరంగల్ ఉర్సుగుట్టకు బయలుదేరుతారు. వరంగల్, హనుమకొండలోని కాజీపేట, వడ్డేపల్లి, వెంకట్రామ థియేటర్, నాయుడు పెట్రోల్ బంకు, టీటీడీ జంక్షన్ల పురోగతి, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. హనుమకొండ బాలసముద్రంలోని చిల్డ్రన్ పార్క్, వరంగల్ ఎంజీఎం హాస్పిటల్, సీకేఎం జంక్షన్, బాలాజీ నగర్, గోవిందరాజుల గుట్ట, శివనగర్, పుప్పాలగుట్ట వరంగల్ ఐడీవోసీ సమీపంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లోనూ మంత్రి పొంగులేటి పాల్గొంటారు.

నయీంనగర్ కు ఇక.. వరదలుండొద్దు

- శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు`
- నయీంనగర్ పెద్ద మోరీ పనుల పరిశీలన
- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- వర్షా కాలంలోగా పనులు పూర్తి చేయాలి

అక్షర దర్బార్, హనుమకొండ : హన్మకొండ నయీంనగర్ పెద్ద మోరిని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన నాలా పనులను పరిశీలించి నాలా విస్తీర్ణం, సైడ్ వాల్స్, పెద్ద మోరి బ్రిడ్జీ విస్తీర్ణం, పైపు లైన్ ఏర్పాటు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో నయీంనగర్ ప్రాంత ప్రజలు వరదలతో ముంపునకు గురై ఎన్నో బాధలు, ఆస్తి నష్టాలు, ప్రాణ నష్టాలు ఎదుర్కొంటున్నారని, మరోసారి ఎలాంటి నీటి ఇబ్బందులు ఉండకూడదని చెప్పారు. కార్యక్రమంలో డీఈలు, ఏఈలు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, నాయకులు నల్ల సత్యనారాయణ, పల్లె రాహుల్ రెడ్డి, ఎండీ ముస్తాక్ నేహాల్, కొండుక ప్రదీప్ కుమార్, తడక సుమన్, బాలు నాయక్, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నాయింనగర్ నాలా వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి